తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక


# జనంసాక్షి

www.janamsakshi.org


ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 25 ఆగష్టు 2025 | పేజీలు : 8

Follow :



# అసలే వర్షాకాలం..
# ఇక వ్యాధులు తప్పనిసరి

**ఈ కాలంలో ..పిల్లలు, వృద్ధులకు డెంగ్యూ ప్రమాదం..**

**ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..!**

**మునగాల, ఆగష్టు 24 (జనంసాక్షి):** వర్షాకాలం చల్లటి వాతావరణం మనకు ఆనందాన్ని ఇస్తుంది. కానీ వర్షంతో పాటు కొన్ని ప్రమాదకరమైన రోగాలు కూడా వస్తాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు బాగా పెరుగుతాయి. వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం ఇప్పుడు చాలా మందిని ఇబ్బంది పెడుతోంది. అందుకే దీని లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలి.

**డెంగ్యూ జ్వరం అంటే ఏంటి..?**

డెంగ్యూ అనేది Aedes aegypti అనే దోమ కాటు వల్ల వచ్చే వైరల్ ఫీవర్. ఇది ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి నేరుగా వ్యాపించదు. కేవలం దోమ కాటు ద్వారా మాత్రమే వస్తుంది. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే చోట దోమలు ఎక్కువ కాబట్టి డెంగ్యూ వ్యాప్తికి ఇది ప్రధాన కారణం.

**డెంగ్యూ ప్రధాన లక్షణాలు**

డెంగ్యూ లక్షణాలు సాధారణ జ్వరాల లాగే ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను బట్టి దాన్ని గుర్తించవచ్చు. హై ఫీవర్.. ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. ఇది 2 నుంచి 7 రోజులు ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి.. ముఖ్యంగా కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి ఉంటుంది. బాడీ పెయిన్స్.. కీళ్లు, కండరాల నొప్పి చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే డెంగ్యూని బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా అంటారు. వాంతులు.. తల తిరగడం, వాంతులు అవుతాయి. వీటి వల్ల డీహైడ్రేషన్ రావచ్చు. శరీర బలహీనత.. బాడీ వీక్ నెస్, అలసట ఉంటుంది. కొన్ని సార్లు చర్మంపై ఎర్రని దద్దుర్లు కూడా వస్తాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే సొంతంగా మందులు వాడటం చాలా **మిగతా 2లో**

## సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన

# ఓకే అయ్యేనా!

**ఈనెల 30న పర్యటన!**



**చంద్రుగొండ, ఆగస్టు 24(జనంసాక్షి):** ఆ నోట ఈ నోట వినపడుతున్న ఒకే మాట అదే సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన గురించే... ఈనెల 21న చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేస్తారని ఆ వారం రోజులు చేసిన హడావిడి చేసిన ప్రయత్నాలు ఉప రాష్ట్రపతి ఎన్నిక కు అత్యవసర పరిస్థితిలో సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని వచ్చిన వార్త తో పర్యటన రద్దయింది. తిరిగి సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన చేస్తారా లేదా అని అన్ని వర్గాలు ప్రతిపక్షాలు అభిమానులు కార్యకర్తలు చర్చలు జరుపుతున్న సమయంలో ఒక గుడ్ న్యూస్ వచ్చింది. ఈనెల 30న చంద్రుగొండ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. అదే నిజమైతే చంద్రుగొండ మండల వాసులు తో పాటు జిల్లా వాసులకు కూడా ఒక గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఆయన రాకతో చంద్రుగొండ మండలంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని ఆశతో ఎదురుచూస్తున్న వారికి ఊరట ఇచ్చే అంశాలే ఉంటాయని ఆశిస్తున్నారు. ఇప్పటికే అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన మరింత బూస్టింగ్ ఇస్తుంది అనటంలో సందేహం లేదు. సీఎం రేవంత్ రెడ్డి కచ్చితంగా ఈనెల 30న రావాలని ప్రతి ఒక్కరూ ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కమ్యూనిస్టు యోధుడికి కన్నీటి వీడ్కోలు

ఎర్రజెండా పార్టీకి తీరని లోటు

పలువురు ప్రముఖుల నివాళులు 2



### అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ లో

# వివిధ కోర్సులలో ప్రవేశాలు

- జిల్లాలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులు
- ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** 2025-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో ప్రవేశానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని హుజూర్ నగర్ లో గల అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ లో ఆయా కోర్సులలో ఖాళీ సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పాసై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అడ్వాన్స్ డ్ టెక్నాలజీ కేంద్రాల ద్వారా యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 4.0 ఇండస్ట్రీ మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ ను అభ్యర్థులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఇంతకు ముందు ఎప్పుడు లేని విధంగా అత్యాధునిక మిషనరీతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఏటీసీలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు అత్యాధునిక మిషన్లపై పని చేస్తూనే పని నేర్చుకోవచ్చని, అనంతరం ఉద్యోగాలు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి ఈ కోర్సులను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లు గా మారాయని, మౌలిక వసతులతో ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారంతో,ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.హుజూర్ నగర్ లో ఉన్న ఏటిసిలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40 సీట్లు, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు, వర్చువల్ అనాలసిస్ డిజైనర్ కోర్సులో 24 సీట్లు, సీఎస్ సీ మిషన్ టెక్నీషియన్ కోర్సులో 24 సీట్లు, మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు ఖాళీ ఉన్నట్లు వెల్లడించారు. పైన పేర్కొన్న కోర్సులలో ప్రవేశం పొందేందుకు పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28 లోగా సంబంధిత వెబ్ సైట్ ద్వారా పంపించాలని కోరారు.మరిన్ని వివరాలకు 9441993390, 8919234137 సెల్ నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

# మట్టి గణపతిలనే పూజించండి

## ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



**భద్రాచలం ఆగష్టు 24 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పర్యావరణ రక్షణకు మట్టి తో చేసిన గణపతి ప్రతిమలను మాత్రమే వాడాలని భద్రాచలం నియోజకవర్గ శసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మట్టి గణపతుల విగ్రహాలనే పూజించండి అనే కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉన్నదని... లేకుంటే ప్రకృతి ప్రళయానికి ఎవరైనా శిరస్సు వంచాల్సిందేనని అన్నారు. పర్యావరణ పరిరక్షణ భావితరాల సంరక్షణ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భావితరాలను సంరక్షిద్దామని అన్నారు. ఈ క్రమంలో భద్రాచలం కుమ్మర సంఘం & శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారు శరీరం శుభ్రం చేసుకున్న నలుగు మట్టి నుండి వినాయకుడు ఉద్భవించాడని మన పురాతనాలు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచలం బాధ్యులు గంగాధర వీరయ్య, భద్రాచలం కుమ్మరి సంఘం డివిజన్ నాయకులు విజ్జిగిరి రాజా కిరణ్, గంగాధర సతీష్, సద్దనపు సత్యనారాయణ, వి. నరేష్, జల్లారపు సునీల్, సగ్గెం లక్ష్మణరావు, రెల్లి తాతారావు, కొలిచలం నవీన్, విజ్జిగిరి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# అసలే వర్షాకాలం.. ఇక వ్యాధులు తప్పనిసరి

ప్రమాదకరం. వెంటనే డాక్టర్ ను కలిసి బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం తప్పనిసరి.

**అలాగే ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూను నివారించవచ్చు**

ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసు కోండి. పాత టైర్లు, కుండీలు, బకెట్లు, కూలర్ లలో నీరు లేకుండా చూసుకోవాలి. రాత్రి పడుకునేటప్పుడు మోస్కిటో నెట్ వాడటం, దోమల రిపెల్లెంట్లు ఉపయోగిం చడం మంచిది. ఈ కాలంలో ఇమ్యూనిటీ పెంచుకునే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఉండే ఆహారం తినాలి. మరిగించిన నీళ్లు, హెర్బల్ కషాయాలు, పండ్ల రసాలు తాగాలి. ఇవి డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి. పిల్లలు, వృద్ధులు, షుగర్, బీపీ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**డెంగ్యూ గురించి అపోహలు**

చాలా మంది డెంగ్యూ ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని అనుకుంటారు. అది తప్పు. ఇది కేవలం దోమ కాటు ద్వారానే వస్తుంది. అలాగే యాంటీబయోటిక్స్‌తో డెంగ్యూ నయమవుతుందని భావించడం కూడా పొరపాటే. డెంగ్యూకు ప్రత్యేక యాంటీబయోటిక్ ట్రీట్‌మెంట్ ఉండదు. డాక్టర్ సలహా ప్రకారం విశ్రాంతి తీసుకుని సరైన చికిత్స చేయించుకుంటేనే ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం ఎంత అందంగా ఉన్నా.. మనం అప్రమత్తంగా ఉండాలి. లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ని కలవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.



## పట్టణంలో మాంసం దుకాణాల తనిఖీ

**హుజూర్ నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల మాంసపు దుకాణాలను కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య, హుజూర్ నగర్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ సంయుక్తంగా ఆదివారం తనిఖీలు నిర్వహించారు. హుజూర్ నగర్ పట్టణంలో గొర్రెలు, మేకలు, పశువులు, పంది, చేపల మాంసం విక్రయించు దుకాణాలు 40 వున్నట్లుగా గుర్తించగా ఆ దుకాణాలలో తనిఖీలు నిర్వహించగా 16 దుకాణాలు మార్కెట్లలో మాంసం విక్రయిస్తున్నారని, 03 దుకాణాలలో ఇండ్ల మధ్యలో మాంసం విక్రయిస్తున్నారని అదేవిధంగా 21 దుకాణాలు రోడ్ల పైన మాంసం విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ సమగ్ర రిపోర్టు పై అధికారులకు నివేదించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ శానిటరీ జవాన్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కుక్కడంలో ఘనంగా బోనాల వేడుక

**మాడ్గులపల్లి ఆగస్టు 24 ( జనంసాక్షి):** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఆదివారం మాడ్గులపల్లి మండలం



కుక్కడం గ్రామపంచాయతీ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగానిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని మహిళలు బోనాలను ఎత్తుకొని డబ్బు చప్పుల నడుమ ఊరేగింపు తరలి వెల్లిముత్యాలమ్మకు సామూహికంగా బోనాలను సమర్పించారు. బొడ్రాయితో పాటు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది బోనాల పండుగను నిర్వహించి గ్రామ దేవతకు నైవేద్యాలుసమర్పించి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు సుభిక్షంగా ఉండి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా దీవించాలని గ్రామదేవతను మొక్కుకొని ముక్కులు తీర్చుకు న్నారు. అనంతరం కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి వనభోజనాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధుడికి కన్నీటి వీడ్కోలు

### ఎర్రజెండా పార్టీకి తీరని లోటు-పలువురు ప్రముఖుల నివాళులు

మునుగోడు ఆగస్టు24(జనం సాక్షి):
కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం మాజీ పార్లమెంట్ సభ్యులు ఎర్రజెండా పార్టీ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కి కన్నీటి వీడ్కోలుతో హైదరాబాద్ మగ్దుం భవన్ లో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి.సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ పార్టీ జాతీయ సభ్యుడిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంపీగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలోని కొన్ని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని ఆయన స్మృతులను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మునుగోడు మండల బీఆర్ఎస్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్ యాదవ్, పాల్వాయి వెంకట్ రెడ్డి,లింగస్వామి,శ్యామ్ రమేష్,విజయ్,నగేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




## గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ

### గౌడి చర్ల సత్యనారాయణ గౌడ్ టిఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షులు

తుంగతుర్తి ఆగస్టు 24 (జనం సాక్షి)
మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గూడ వెంకన్న ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి తీవ్రగాయాలయ్యాడు దీంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ కార్మిక విభాగ నియోజకవర్గ అధ్యక్షులు గౌడ చర్ల సత్యనారాయణ గౌడ్ ఆదివారం తీవ్ర గాయాల పాలై మంచానికి పరిమితమైన గూడ వెంకన్నను పరామర్శించారు వెంకన్న కుటుంబానికి అండగ ఉండి కల్లు గీత కార్మికుల కార్పొరేషన్ నుండి రావలిసిన ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రమాద చికిత్సకు అయినా ఖర్చులను కూడ అందజేస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు పాలసంఘం చైర్మన్ ఎస్.కె యాకుబ్ టిఆర్ఎస్కెవి మండల అధ్యక్షులు గడ్డం సోమేశ్, చింతకిందిరామ్మూర్తి, తుప్పతురి వెంకన్న పగిల్లా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవుడికి, మహంకాళి దేవతకి బోనాల సమర్పణ

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 24. (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపూర్ మండలం కుర్మగూడెం గ్రామంలో కురుమ సంఘ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, మహంకాళి దేవతలకు బోనాలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామములో బంధుమిత్రులతో ఆడబిడ్డలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమానికి కురుమ సంఘం పెద్ద కురుమ గణం సత్తయ్య కురుమ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు గణం అంజయ్య కురుమ, మాజీ సర్పంచ్ చెరుకుపల్లి నరసింహ కురుమ, కేవైసీస్ మండల కార్యదర్శి కోడూరు అశోక్ కురుమ,బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడూరి బిరయ్య కురుమ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వల్లూరి గాలయ్య కురుమ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి బీరయ్య కురుమ చేరుకుపెల్లి సతయ్య కురుమ, గణం నాగరాజు కురుమ, కోడూరి బీరయ్య కురుమ, కోడూరి గాలయ్య కురుమ, కం దాల నరసింహ కురుమ నీల లింగస్వామి కురుమ ఘనం జంగయ్య కురుమ బర్ల ఆంజనేయులు కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజున బహుకరణ అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి ఆంజనేయ,అయ్యప్ప



స్వామి వారి దేవాలయంకు ఆదివారం శ్రీరాంనగర్ కు చెందిన చింతారెడ్డి పాపిరెడ్డి, వెన్నెల దంపతులు ట్యాప్స్ బహుకరించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కు చెందిన చింతారెడ్డి పాపిరెడ్డి, వెన్నెల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నల్లాలు, టైల్స్, ఫ్లోరింగు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.వారి పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం ప్రారంభించినట్లు చెప్పారు.చింతారెడ్డి పాపిరెడ్డి కుటుంబానికి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి ను వెంటనే పూర్తి చేయాలి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి):**
మండల పరధిలోని జూలూరు– రుద్రవెల్లి మధ్యలో ఉన్న మూసి వాగు పై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ పల్లకాడి బసవయ్య పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణానికి, అదేవిధంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి యాదగిరిగుట్టకు, బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ కు వెళ్లడానికి ఉన్న ప్రధాన రహదారిలో రుద్రవెల్లి వద్ద మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు గత కొన్నేళ్లుగా నత్తనడకన



సాగుతున్నాయని అన్నారు. అందువల్ల మండలంలోని వివిధ గ్రామ ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో వాగు ఉధృతి కారణంగా రాకపోకలు పూర్తిగా బంద్ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని, అందువల్ల తమరి ద్వారా ప్రభుత్వానికి మరో మారు విన్నపం చేస్తున్నామని అన్నారు. రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారుల దృష్టి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ పోచంపల్లి శాఖ తరపున స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహేష్, ప్రధాన కార్యదర్శి విజయ్, బీజేవైఎం అధ్యక్షులు శ్రీకాంత్, చంద్రవాస్, జిల్లా సీనియర్ నాయకులు, ఎన్నం శివ, ఎస్. రంగారెడ్డి, చిక్క కృష్ణ, మేకల చొక్కా రెడ్డి, గోదాసు లింగస్వామి, గంజి బసవలింగం, చెరుకు వెంకటేష్, జనరల్ సెక్రెటరీ గొలనుకొండ ప్రభాకర్, బైరు వెంకటేష్, తండ రమేష్, ఏలే శీను, ఎర్ర లక్ష్మణ్, చింతల ఉపేందర్, వెంకటస్వామి, జంగయ్య, వెంకటేష్, సత్యనారాయణ, వెంకటేష్, అంబదాస్, సుశీల, సాయిలు, మణికంఠ, నరసింహ, వంశీ, లింగస్వామి, బాలరాజ్, జగదీష్, భాను, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఓటర్ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ఎండి అబ్బాస్ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి

**భువనగిరి, ఆగస్టు 24 (జనంసాక్షి )** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను చుట్టబండలుగా మారుస్తుందని ఎన్నికలలో గెలిచే దమ్ము లేక ఎన్నికల సంఘాన్ని తొత్తుగా మార్చుకొని లక్షలాది ఓటర్లను అక్రమంగా తొలగించి దొడ్డి దారిన గెలిచి **రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని** ఆయన అన్నారు బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఎన్నికల సంఘం దాదాపుగా 65 లక్షల ఓటర్లను ఓటు హక్కు లేకుండా చేయడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో హీనాతి హీనంగా మిగిలిపోయిన సంఘటనా అని అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలలో తమ తాబేదారులను అనుయాలను నింపుకొని ప్రపంచంలో భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఉన్న ప్రతిష్టను నీరుగారుస్తుందని అన్నారు భారత రాజ్యాంగం దేశంలోని ప్రజలందరికీ ఒకే ఓటు ఒకే విలువ అనే నినాదాన్ని నీరుగారిచే విధంగా అనగారిన వర్గాలు నిరక్షరాసులు పేదలకు ఓటు హక్కు తొలగించే కుట్రలో భాగంగానే గుర్తింపు కార్డులలో ఆధార్ కార్డు తొలగించాలని ఆస్తి పత్రాలు చదువుకున్న సర్టిఫికెట్లు బర్త్ సర్టిఫికెట్లు అడగడం అంటే మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దశాబ్దాల వెనుకకు నెట్టి వేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు చేసినా బీహార్ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం కోసం సిద్ధంగా ఉన్నారని అన్నారు. పరిపాలన చేతగాని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆ హామీలు ప్రజలు అడిగితే ఏం సమాధానం చెప్పాలో తెలియక నిరంతరం దేశంలో మతం పేరుతో అలజడులు ఘర్షణలు సృష్టించి తన గద్దెను కాపాడుకోవాలని చూస్తున్నారని ఈ ఆటలు ఎంతో కాలం సాగవు అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘాలు ప్రజాస్వామ్య సంస్థల నుండి హాజరై కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ పేరుతో ప్రజల ఓటు హక్కు పై కుట్రలను తీవ్రంగా ఆక్షేపించారు భవిష్యత్తులో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను కాపాడడం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా హాజరైన వివిధ రాజకీయ, ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్ ఎం ఏ ఇగ్బాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి ఒబ్బు రామకృష్ణ మైనార్టీ నాయకులు షేక్ మీరా ఇక్బాల్ చౌదరి ప్రముఖ పాత్రికేయులు షేక్ హమీద్ పాషా టిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి





యాదయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు సిఐటియు నాయకులు కల్లూరి మల్లేశం దాసరి పాండు దయ్యాల నరసింహ మాజీ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ చేన్న రాజేష్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు షేక్ లతీఫ్ ఎండి పాషా షేక్ ఇమామ్ పాషా సయ్యద్ ఉమర్ కాజం అహ్మద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లాడియా రాజు వనం రాజు ఆవాజ్ జిల్లా నాయకులు మహమ్మద్ ఉస్మాన్ ఎండి అజ్మత్ ఎండి మతిన్ ఎండి ఖలీల్ ఎండి సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ నిర్వాహకులకు అవగాహన సమావేశం

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి:సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా

**చింతకాని, ఆగష్టు 24 (జనంసాక్షి)** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం చింతకాని మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు , డి.జె యజమానులకు గ్రామ పెద్దలకు అవగాహన సమావేశం ఏర్పాటు




చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. మండపం నిర్వ హకులు ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేసి,విద్యుత్ శాఖ అనుమతి పత్రం, మైక్ పర్మిషన్ అనుమతి పత్రంతో జత చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని,డి.జె లకు ఎటువంటి అనుమతి లేదని, మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇతరులకు ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ ఐ తెలిపారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు మృతి

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**కామేపల్లి,ఆగస్టు24 (జనంసాక్షి):** మండలం పరిధి లోని కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు శివరాత్రి చిన్నబాబు(24) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ జెండా కప్పి నివాళు లు అర్పించారు. గ్రామంలో అంతిమయాత్ర భారీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్,



దమ్మాలపాటి సత్యనారాయణ,మద్దినేని రమేష్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు డి హనుమంతరావు గ్రామ శాఖ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య,చల్లా మల్లయ్య,బండి ఉపేందర్, బత్తుల వీరబాబు దేరంగుల తిరపయ్య,తురక బిక్షం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



దేవరకొండ, ఆగష్టు 24(జనం సాక్షి) వ్యాపారంలో నష్టం రావడంతో దిగులు చెంది ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దేవరకొండ మండల పరిధిలోని తాటికల్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం తాటికల్ గ్రామానికి చెందిన నాయిని భాస్కర్ (55) ఫర్టిలైజర్, కిరాణం వ్యాపారంలో గత రెండు సంవత్సరముల నుండి తీవ్ర నష్టం రావడంతో, మనస్థాపం చెంది ఆదివారం ఉదయం 5 గంటలకు తన ఫర్టిలైజర్ షాప్ లో ఉన్న సీలింగ్ కి ఉన్న కొండికి నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి కొడుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి వెంకట్ రెడ్డి తెలిపారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు : ముప్వ వెంకటేశ్వరరావు (లడ్డ)

**బూర్గంపహాడ్ ఆగష్టు 24 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి ముప్వా వెంకటేశ్వర రావు (లడ్డ) అన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను అలవాల సీతారామరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సురవరం మృతికి సంతాపంగా మండలంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారన్నారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధత గల నేతని తెలిపారు. సిపిఐ పార్టీ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సబ్కా



నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు. పేరాల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, సిద్ధార్థ సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, అధ్యక్షులు ఎండి సాజిద్, లోకి రెడ్డి శంకర్ రెడ్డి, దాసరి మలుసూర్, పిచ్చమ్మ, జహీర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన బీసీ సంఘం

బూర్గంపహాడ్ ఆగష్టు 24 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సామాజిక వర్గ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో తన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం తో సత్కరించి భద్రాచలంలో కొలువున్న భద్రాద్రి రామయ్య ప్రసాదం, అక్షింతలు అందజేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు నిర్ణయించిన 42% రిజర్వేషన్లపై చర్చించారు. బీసీల రిజర్వేషన్ల సాధనకై బిసి మంత్రులు పోరాడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు టి.ఆర్ చందర్, విద్యార్థి సంఘం అధ్యక్షులు బండారు రాజు, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కుటుంబాలు ఒకే వేదిక పైకి రావడం హర్షనీయం

### ఘనంగా పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక


**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

పెళ్లి సంబంధాలు చూడటం కష్టమైన నేటి రోజుల్లో పద్మశాలి కుటుంబాలను ఒకే వేదికపై తీసుకువచ్చి వివాహ సంబంధాలను కుదర్చటం సంతోషంగా ఉందని పద్మశాలి సేవ సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ సమీపంలోని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నచ్చిన, అన్ని విధాల అనుకూలంగా ఉండే సంబంధాలను కుదుర్చుకునేందుకు వధూవరుల పరిచయం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదరించి అనేక పద్మశాలి కుటుంబాలు ఒకే వేదిక పైకి రావటం హర్షనీయమని అన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి 100 దరఖాస్తులు రాగా, 300 మందికి పైగా హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ట్రెజరర్ పెండెం కృష్ణ కుమార్, కార్యక్రమ నిర్వాహకులు చలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్, పున్న వెంకన్న, మిర్యాల సుధాకర్, యలగందుల నాగేశ్వరరావు, వరకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**చౌటుప్పల్, ఆగస్టు 24 (జనం సాక్షి):**

అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. శనివారం అర్ధ రాత్రి చౌటుప్పల్ మార్కెట్ యార్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా గోవులను తరలిస్తున్న అశోక్ లేలాండ్ వాహనం పట్టు బడింది. కోదాడ సంతలో 9 ఆవులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ మేరకు కోదాడకు చెందిన డ్రైవర్ బానోతు సురేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## టేకులపల్లి మండల పీడిఎస్‌యు నూతన కార్యవర్గం ఎన్నిక

**టేకులపల్లి, ఆగస్టు 24(జనం సాక్షి):**

పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మహాసభ జరిగిన అనంతరం పీ డి ఎస్ యు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. శనివారం టేకులపల్లి మండలం కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో జరిగిన టేకులపల్లి మండలం పిడిఎస్యు 23వ ఈ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని, విద్యా సంస్థలలో ఉన్న సమస్యలపై నూతన కార్యాచరణతో పలు తీర్మానాలను ఈ మహాసభ ఆమోదించిందని జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు. మండల నూతన కమిటీ అధ్యక్షురాలు జి.రాజేశ్వరి,ఉపాధ్యక్షురాలు బి ఉష, ప్రధాన కార్యదర్శి ఎ.లోకేష్,సహాయ కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి బి.దీపిక, సభ్యులు సాయికిరణ్,వి.తీలక్,దిలీప్, అజయ్ మొత్తం 9 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు.






## జిల్లా పరిషత్ పాఠశాల సమితి సబర్డినేట్ అధ్యక్షులుగా విజయ్

**చంద్రుగొండ,ఆగస్టు 24( జనం సాక్షి ):**

చంద్రుగొండ సమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల అధ్యక్షుడిగా కె విజయ్ కుమార్ ను ఎన్నుకొన్నారు. ఆదివారం సుజాతనగర్ లో చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి సుజాతనగర్ జూలూరుపాడు మండలాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో సబర్డినేట్లుగా పనిచేసే వారితో జిల్లా అధ్యక్షులు పులికంటి వెంకటేశ్వర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సబార్డినేట్ కె విజయకుమార్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వారితోపాటు అసోసియేట్ అధ్యక్షులుగా కే రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మీ నర్సు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్,సహాయ కార్యదర్శిగా భూక్య శేషమ్మ, కోశాధికారిగా జమలయ్య, కో ఆప్షన్ సభ్యులుగా ఎండి మైబూబ్, ఎస్ కే హమీద్, మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మీ లను ఎన్నుకున్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సీతారాంపురంలోని 25వ వార్డులో జరిగిన సీపీఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు. పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తవ్విన వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు.ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా అనేక సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇం దిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. షేక్ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, భాగ్యమ్మ,వట్టే ఎర్రయ్య, శశిరేఖ, పిట్టల రాణి, జయమ్మ, ఎల్లమ్మ, నాయకులు మల్లయ్య, బుద్ధ సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## తరి రాము సేవలు అభినందనీయము

**హాలియా ఆగస్టు 24 జనంసాక్షి**

పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము సేవలు అభినందనీయం అని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు.ఆదివారం హాలియలో బీసీ ఉద్యోగుల సంఘం. ఆధ్వర్యం లో ఇటీవల ఆగస్టు 15 వేడుకల్లో ఉత్తమ మండల విద్యాధికారి గా అత్యుత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న తరి రాముని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ మాట్లాడుతూ తరిరాము ఉపాధ్యాయుల సమన్వయం తో ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేయడం జరిగింది అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.ఉపాధ్యాయుల కు పెండింగ్ లో ఉన్న డి ఏ లను చెల్లించి మెరుగైన పి ఆర్ సి ఇవ్వాలని అన్నారు.రెండు సంవత్సరాలు కు పై బడి అన్ని రకాల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల లను రెసిడెన్షియల్ పాఠశాలలు గా మార్చాలని అన్నారు.ఉపాధ్యాయుల ఉద్యోగులు సామాజిక స్పృహ తో పనిచేయాలని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పై పోరాటాలకు సంబంధించి త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు గణపురం నిరంజన్,నరం దాస్ దుర్గా ప్రసాద్,మన్నెం వెంకటేశ్వర్లు, తీరం దాస్ రవి,రహీం,అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు లేని "ప్రభుత్వ మహిళా ఇంజనీరింగ్ కళాశాల"

- ✧సాంకేతిక విద్యకు దూరమవుతున్న పేద, మధ్యతరగతి బాలికలు..
- ✧ఎంజి యూనివర్సిటీ, జే ఎన్ టి యు హెచ్. పరిధిలో ఏర్పాటు చేయవచ్చు..
- ✧జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికే సాధ్యం అంటున్న విద్యావేత్తలు..
- ✧ కేంద్రీయ నవోదయ , వ్యవసాయ కళాశాల, మంజూరు చేయించిన ఉత్తమ్..




**కోదాడ, ఆగస్టు 24 (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా విద్యారంగంలో మణిహారం, ఇప్పటికే ఉత్తమ్ దంపతుల కృషి వలనకోదాడ కు జవహర్ నవోదయ, హుజూర్ నగర్ కు వ్యవసాయ కళాశాల మంజూరైనాయి. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ప్రభుత్వ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.

**జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల ఎందుకు అవసరం**

రాష్ట్రంలోనే ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు జిల్లాలోనే ఎక్కువగా ఉన్నాయి. కానీ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేకపోవడమే జిల్లాకు పెద్ద లోటు. జిల్లా కేంద్రం నుండి కోదాడ వరకు ఏదో ఒక ప్రాంతంలో ప్రభుత్వ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు గత కొన్ని సంవత్సరాలుగా కోరుతున్నారు. జిల్లా నుండి ప్రతి ఏడాది సంఖ్యాపరంగా 8 వేల వరకు విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులాలు, కస్తూరిబా, మోడల్ కళాశాలలో చదువుతున్నారు. వీటిలో ఎక్కువ శాతం బాలికలే ఉన్నారు. విద్యా రంగంలో వస్తున్న పెను మార్పుల వలన సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరిగింది. విద్యార్థులు సైన్స్ కోర్సులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే విద్యార్థులు ఇంజనీరింగ్ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు. వాటి ప్రవేశాల కొరకై ప్రతి ఏడాది ఎఫ్ సెట్,ఎంసెట్ ఎంట్రన్స్ లు రెండు తెలుగు రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి. ఎంట్రన్స్ ఫలితాలలో బాలికలు మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది బాలికల తల్లిదండ్రుల ఆర్థికంగా వెనుకబడి ఉండటం వలన. దూర ప్రాంతాలలో ఉన్న కళాశాలలో సీటు వస్తే అక్కడికి వెళ్లి చదవలేని దుస్థితి. ఎఫ్ సెట్ లో 10వేల లోపు ర్యాంకు సాధిస్తే ప్రభుత్వమే పూర్తిగా ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లిస్తుంది. దానివలన పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. కానీ ఆపై ర్యాంకులు సాధించిన వారికి ఫీజు రియంబర్స్ మెంట్ 35 వేల వరకు ఇస్తుంది. మిగతా డబ్బులు విద్యార్థులు చెల్లించాలి. ప్రైవేట్ కాలేజీలో ఫీజు యాజమాన్యం నిర్ణయిస్తుంది. కళాశాల డొనేషన్స్ ,హాస్టల్ వసతి ఖర్చులు ఎక్కువగా ఉండటం వలన . అంత డబ్బులు చెల్లించలేక చాలామంది బాలికలు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు . వారు కేవలం సాంప్రదాయ డిగ్రీ కోర్సులకు పరిమితమవుతున్నారు. ఆ పేద విద్యార్థులు కూడా ఇంజనీరింగ్ విద్యను చదవాలంటే జిల్లాలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి( శాలివాహన) సంఘం అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్



**భువనగిరి,ఆగస్టు 24 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కేంద్రంలోని కృషి ఐటిఐ ఆవరణలో ఆదివారం కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలోని కుమ్మరుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ పరిష్కరించే విధంగా తమ కర్తవ్యం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సూచనల ప్రకారం కార్యచరణ చేపడతామన్నారు. కుమ్మరులను బీసీ బి నుండి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. కుమ్మరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

### సూర్యాపేటలో చాయ్ మిల్లెట్స్ ప్రారంభం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. అనేక పౌష్టిక విలువలతో కూడిన చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చని అన్నారు. మారుతున్న జీవన శైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో అనేక పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అందించేందుకు బైరి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ఫ్రాంచైజ్ ను పట్టణ ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు బైరి శ్యామ్



మాట్లాడుతూ తాము నూతనంగా ప్రారంభించిన చాయ్ మిల్లెట్స్ నందు ఊదలు, అరికెలు, రాగి, జొన్న,కొర్రలతో తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. నాణ్యతతో కూడిన చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల టిఫిన్స్, మీల్స్ ను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, రావుల రాంబాబు,గోపాల్ రెడ్డి, పంతంగి దశరథ, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు అనంతల యాదగిరి, పద్మ, శబరి, దివ్య, చాయ్ మిల్లెట్స్ ఫౌండర్ సతీష్, డైరెక్టర్ కిరణ్, నిర్వాహకులు బైరి శ్యాంసుందర్, నాగరాజు, నరసయ్య,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా సకాలంలో అందించడంలో

## విఫలమైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు..!

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెలుగూరి వల్లపురెడ్డి రెడ్డి**



**పి.ఏ.పల్లి,ఆగస్టు 24 (జనంసాక్షి)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాని రైతులకు సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఉమ్మడి పి.ఏ.పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెలుగూరి వల్లపురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతకాని కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాల వల్ల రైతులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని ఆయన ఎద్దేవ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆరు నెలల ముందే ఎరువుల బస్తాలు సిద్ధంగా ఉంచేవారని,ఇప్పుడు మంత్రులకు,అధికారులకు అవగాహన లేకపోవడం వల్ల ఒక ప్రణాళిక కూడా చేయట్లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ దున్నపోతు మీద వాన కురిసిన విధంగా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. సకాలంలో రైతులకు కావాల్సిన ఎరువులను అందించి రైతులను కాపాడుకోవాల్సిన ప్రభుత్వాలు ఇలా రైతులను రోడ్లపై నిలబెడి అరిగోసలు తీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. రైతులను నమ్మించి అడ్డగోలు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కేవలం ఢిల్లీకి పోసురాను తప్ప తెలంగాణ రైతులకు చేసింది ఏంలేదని అన్నారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని, కావున ఉమ్మడి పి.ఏ.పల్లి మండల రైతులు, రైతు సంఘాలు,రైతు సంఘం నాయకులు, ఉమ్మడి పి.ఏ.పల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ మార్కెట్ డైరెక్టర్లు,వార్డు మెంబర్లు,పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




**హాలియా, ఆగస్టు 24 జనంసాక్షి :** హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో హైదరాబాద్ స్టార్ హాస్పిటల్, నల్గొండ రివర్ హాస్పిటల్, స్థానిక ఆదిత్య కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది రోగులకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆ దిత్య కేర్ హాస్పిటల్ లో ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ల బృందం డాక్టర్ నులక రవీందర్ రెడ్డి, డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ ఎల్ శిరీష, డాక్టర్ నీరజ రెడ్డి, సిబ్బంది చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త

- తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు
- హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు
- సంఘటన స్థలానికి చేరుకునీ విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి



**మధిర, ఆగస్టు 24 జనంసాక్షి:** కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయం తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలు గా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.



## కమ్యూనిస్ట్ విరునికి తుది వీడ్కోలు

- జోహార్ సురవరం సుధాకర్ రెడ్డి
- చరిత్ర ఉన్నంత కాలం సురవరం పేరు మరువరు

**చౌటుప్పల్ ఆగస్టు 24 (జనంసాక్షి)**

చరిత్ర ఉన్నంత కాలం సురవరం సుధాకర్ రెడ్డి సేవలను పేద ప్రజలు మరువరని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదు లోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి విప్లవ జోహార్లు తెలిపిశ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిపిఐ నాయకులు ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రండి నరసింహ, తదితరులు ఉన్నారు.



## విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి

**కామేపల్లి,ఆగస్టు24(జనం సాక్షి):**

మేత కోసం పంట చేల సమీపంలోకి వెళ్లిన రెండు ఆవులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ముచ్చర్ల లో ఆదివారం చోటు చేసుకుంది.రైతులు బత్తుల ఐలయ్య,బాడిశా మల్లయ్యకు చెందిన దుక్కిటావులు మేతకు వెళ్లిన సమయంలో అప్పటికే తెగి పడిపోయి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి చనిపోయాయి. ఒక్కొక్క ఆవు రూపాయల 80000 విలువ గలవని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## గణేష్ ఉత్సవ కమిటీ వారితో నేడు సమావేశం

**చందంపేట ఆగష్టు 24(జనం సాక్షి)**

ఉమ్మడి చందంపేట మండల లోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఉత్సవ కమిటీ వారితో సోమవారం ఉదయం 10 గంటలకు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ పోలేపల్లి గ్రామం నందు వినాయక విగ్రహాలు పెట్టే వ్యక్తులకు శాంతి కమిటీ మీటింగ్ ఉంటుందని చందంపేట ఎస్సై లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డిండి సర్కిల్ సిఐ గారు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. చందంపేట మరియు నేరేడు గోమ్ము మండలాలకు చెందిన వినాయక విగ్రహ నిర్వాహకులు హాజరు కావాలని. పోలీసు వారి సూచనలు పాటించాలనీ. మరియు రెండు మండలాలలోని డీజే సౌండ్ సిస్టం ఓనర్లు కూడా హాజరు కావాలని. ఎస్ఐ అన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**మేళ్లచెరువు, ఆగస్టు 24 (జనంసాక్షి):**

మండలంలోని శ్రీ స్వయంభు శంబులింగేశ్వర స్వామి ఆలయంలో జువైనల్ జస్టిస్ బోర్డు (పిల్లల సంక్షేమం కోసం పనిచేసే సంస్థ) ప్రిన్సిపల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మెజిస్ట్రేట్ కే. శిరీష, బోర్డు సభ్యులు డా. జి. మోహన్ రావు లు ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో నాగేళ్ల శంభిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ వారిని సత్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆలయ చరిత్ర విశిష్టతను తెలియజేశారు. తీర్థప్రసాదాలు అందించారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**రామన్నపేట, ఆగస్టు 24 (జనంసాక్షి):**

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నర్సింహా యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నాగటి యాదయ్య పేరిట మంజూరైన 48000 రూపాయల చెక్కును ఆవుల నరసింహ లబ్ధిదారునికి ఆదివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల గోపాల్ రెడ్డి, ఆవుల సత్యనారాయణ యాదవ్,నోముల ప్రవీణ్ ,ఆవుల క్రాంతి కుమార్ యాదవ్, నోముల యాదగిరి, ఆవుల పర్వతాలు, నోముల స్వామి, నోముల విష్ణు,సుర్వి సతీష్, చిప్పలపల్లి రామచంద్రం, ఆవుల యాదయ్య,నోముల పర్వతాలు,సుర్వీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## గీతా కార్మికుల కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

**హాలియా ఆగస్టు 24 జనంసాక్షి**

హాలియా మున్సిపాలిటీలో ఆదివారం రోజున గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు కొమ్మనబోయిన రఘు గౌడ్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మాట్లాడిన అనంతరం అధ్యక్షులు గారు కులవృత్తిలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని నూతన గీత కార్మిక సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు, అదేవిధంగా వచ్చే సంవత్సరం హాలియా మున్సిపాలిటీ ప్రజలకు అనుముల గ్రామంలో ఉన్న మా గీత కార్మిక సొసైటీ భూమిలో ఖర్జూర చెట్ల ద్వారా వచ్చే ఖర్జూర కల్లును విక్రయిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పానుగుండ్ల సైదులు గౌడ్ గారు, కార్యదర్శి బల్మూరు శ్రీశైలం గౌడ్, డైరెక్టర్ పానుగుండ్ల వెంకన్న గౌడ్, డైరెక్టర్ చింతపల్లి వెంకటయ్య గౌడ్, డైరెక్టర్ లింగాల రాంబాబు గౌడ్, మరియు గీత కార్మిక సొసైటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్య నవభారత నిర్మాణంకు పాఠ్యాంశాలలో యోగా విద్యను చేర్చాలి






**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కేజీ నుండి పీజీ తరగతుల వరకు అన్ని స్థాయిల పాఠ్యంశాలలో యోగా విద్యను ప్రవేశపెట్టి ఆరోగ్య నవభారతాన్ని నిర్మాణం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి గూడూరు నాగేశ్వర రావు, దేశగాని ఉపేందర్ ఒక గోల్డ్ మెడల్ సాధించి జాతీయ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు తెలిపారు. వారిని సూర్యాపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ తరుపున ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత శారీరక, మానసిక దృఢత్వాన్ని, ప్రశాంతతను సాధించాలంటే ప్రతి ఒక్కరు యోగ నేర్చుకొని ప్రతినిత్యం అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, మాజీ కౌన్సిలర్ బండపెల్లి పాండురంగాచారి, అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు సైదులు, పిడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జుట్టుకొండ నవీన్, చంద్రశేఖర్, రంగారావు, బానుప్రకాష్, నాగిరెడ్డి,నగేష్, నామాల వీరయ్య, మల్లికార్జున్, భగవాన్ రెడ్డి, సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం



- నానో యూరియా పేరుతో గులక యూరియాకు కోత
- రామగుండం ప్యాక్టరీ లో యూరియా ఉత్పత్తి పునరుద్ధరించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కారేపల్లి, అగష్టు24(జనంసాక్షి) :**
సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో రైతు సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగుకు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం లో 20 ఏండ్ల నుండి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 2000 సంవత్సరం నుంచి వరసగా మూడు సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు బీడు గా మారిందన్నారు. దీనికి గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారమని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడంలేదన్నారు. 2016 సంవత్సరంలో కేసిఆర్ ప్రభుత్వం రిడిజైన్ పేరు తో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసిందని తెలిపారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడం తో పనులు కొనసాగడం లేదన్నారు. గోదావరి జలాలు పాలేరు కు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి, కారేపల్లి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని లేకుంటే రైతు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నానో యూరియా ప్రోత్సహించాలని పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యూరియా సరఫరాలో కోత విధించిందన్నారు. మిర్చి ఇతర పంటల సాగు తగ్గి పత్తి సాగు పెరగడంతో యూరియా వాడకం పెరిగిందన్నారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకోని రామగుండం ప్యాక్టరీలో యూరియా ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదన అర్దం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సహేతుకం కాదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు సీతారామయ్య,మాజీ సర్పంచ్ రాంబాయిమ్మ, ధనమ్మ, వెంకన్న, శ్రీనివాసరావు, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువు

## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

## ఎన్నికల హామీలన్నీ నేరవేర్చాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**కారేపల్లి, అగష్టు24(జనంసాక్షి) :**
వ్యవసాయ యంత్రీకరణతో వ్యవసాయ పనులు తగ్గాయి. ఏడాదికేడాది ఉపాధి హామీ పధకం కు నిధులు కుదిస్తుండటంతో కూలీలకు ఉపాధి కరువతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈమహాసభలో వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వ్యవసాయ కూలి రేట్లు పెరగటం లేదన్నారు. వ్యవసాయ కూలీలు ఐక్యతతోనే కూలీ రేట్లు పెంచుకోవటం సాధ్యమన్నారు. కూలి రేట్లు పెంపుతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పధకంకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తుందని, పధకం అమలులో కొత్త నిబంధనలు విధించి కూలీలకు ఉపాధి దూరం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా మోడి ప్రభుత్వం రూ. 50.60 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం రూ.69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు . పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని అమలు జరపటంలో ప్రభుత్వాలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, ఏళ్ల తరబడి పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు నేటికి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు సాగు పై ఆంక్షల తో పేదలను వ్యవసాయం దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్లాంటేషన్ పేరుతో పేదల భూము లాక్కొని, ప్రత్యామ్నాయ భూమి చూపించకుండా ఫారెస్ట్, పోలీస్ నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికుల భద్రత ,రక్షణ, కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని, ఆ చట్టం అమలుకి







గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలన్నారు. కేరళ తరహాలో కూలీలందరినీ పంచాయతీ పరిధిలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు, మహిళలకు నెలకు రూ. 2500 హామీ అమలు ఊసే ఎత్తటం లేదన్నారు. ప్రజలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. పేదలకు నిత్యావసర వస్తువులను అందించే చౌకదుకాణాలను కేవలం బియ్యం పంపిణి కేంద్రాలు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌకదుకాణాల ద్వారా నిత్యావస వస్తువులు అన్ని అందించాలని డిమాండ్ చేశారు.

**వ్యకాస మండల కమిటి ఎన్నిక**
వ్యవసాయ కార్మిక సంఘం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, తుమ్మోజు రాంమ్మూర్తి, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, ఐద్వా కార్యదర్శి కే.ఉమావతి, కరపటి రాంబాయి, సూరబాక ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.




## తాటిపల్లి రవీందర్ దంపతులకు మహోత్సవం

## జాతీయ పతాకం,వాసవి మాత జెండా ఆవిష్కరణ

ముఖ్యఅతిథిగా స్వర్ణ గిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు

**భువనగిరి, ఆగష్టు 24 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో తాటిపల్లి రవీందర్ దంపతుల రీకాన్ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మానేపల్లి జ్యువలరీ , స్వర్ణగిరి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు హాజరై జాతీయ పతాకం , వాసవి మాత జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు ఎల్.వి కుమార్ , వెంపటి శబరీనాథ్ లు కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి 108 సార్లు వాసవి మాత మంత్రాన్ని జపించిన తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ తాటిపల్లి రవీందర్ వాసవి క్లబ్ లో చేసిన సేవలను కొనియాడు శాలువాలతో మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతుల కూతుర్లు అల్లుళ్లు కొడుకు కోడలు మనవళ్లు మనమరాలు రికాన్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు ప్రముఖులు తాటిపల్లి రవీందర్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ , వీరవెల్లి సతీష్ , వీరవెల్లి వీరన్న , తాళ్లపల్లి రాము , బందారి వెంకన్న , గుండా రమేష్ బాబు , నూనె కిషోర్ , బికుమల్ల కృష్ణ , జి గురుమూర్తి , పురం బద్రీనాథ్ , మనోహర్ , వేములవాడ దేవస్థాన డైరెక్టర్ తాటికొండ వాణి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శివారు ప్రాంతాలు విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలు

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహ నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డితో కలిసి పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షం నీరు ఖాళీ స్థలాలలో నిలిచి దోమలు వస్తుండటంతో, పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని, తాత్కాలికంగా నీరు నిలువకుండా ఇరిగేషన్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని తెలిపారు.ఖాళీ స్థలం యజమానులకు సమాచారం ఇచ్చి నీళ్లు నిలువ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.స్నేహ నగర్ కాలనీ వాసుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పద్మ, నాయకులు కరుణాకర్ రెడ్డి, పంతంగి దశరథ, గోదాల రంగారెడ్డి, మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఆలయ స్థల దాతకు సన్మానం

**కారేపల్లి, ఆగష్టు24(జనంసాక్షి) :** కారేపల్లి మండలం ఎర్రబోడులో ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్న స్వయంభు ముత్యాలమ్మ తల్లి విగ్రహం ఉంది. అక్కడే ఆదివాసీలు పూజలు చేస్తుంటారు. ఆ ఆలయానికి కీర్తిశేషులు నర్సింగ్ సత్యనారాయణ-సరోజిని, నర్సింగ్ ప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రెండు కుంటల స్థలాన్ని విరాళం ఇచ్చారు. ఈసందర్భంగా ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థల దాతలు నర్సింగ్ సాయిగణేష్, కవిత, పూజితల ను ఆదివాసీ పెద్దలు సన్మానించారు. ఈకార్యక్రమంలో పూనెం బాబు దొర, పెండెకట్ల నాగేశ్వరరావు, పూనెం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్వర్ణ నంది అవార్డు అందుకున్న రుక్కారావు

**మునగాల, ఆగష్టు 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన నర్రాల రుక్కారావు యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జాతీయ స్వర్ణనంది అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సరస్వత భవన్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ వేణుగోపాలచారి, దైవజ్ఞశర్మ, ఉమేష్ చంద్ర, డాక్టర్ పద్మిని చేతుల మీదుగా అవార్డుని అందుకున్నారు. ఈ సందర్భంగా రుక్కారావు అవార్డు అందుకున్నందుకు బంధుమిత్రులు, పలువురు గ్రామస్తులు ఆయనను అభినందించారు.



# ఘనంగా ఆర్ కెఎల్ కె డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఆర్ కెఎల్ కె డిగ్రీ కళాశాలలో 2007- 2010 విద్యా సంవత్సరంలో బీకాం, బీఏ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు.స్నేహితులంతా ఒక చోట చేరి సందడి చేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అంగిరేకుల నాగార్జున రాజశ్రీ దంపతులను, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆర్ కెఎల్ కె డిగ్రీ కళాశాల పునాది వేసిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, మధు, విజయలక్ష్మి, సమీనా, విద్యార్థులు శివ, గౌస్, జానీ, శ్రీను, కమల్, భగత్, రాము, శ్రీనివాసరెడ్డి, అశోక్,గౌతమి, స్వాతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో సంఘ భవనాన్ని నిర్మించుకోవాలి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాజకీయాలకు అతీతంగా అంతా ఒక్కటిగా ఉండి సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంఘ భవనాన్ని నిర్మించుకోవాలని ఖైరతాబాద్ పెరిక హాస్టల్ మాజీ అధ్యక్షులు, విద్యావేత్త అంగిరేకుల నాగార్జున, ప్రముఖ వైద్యులు డాక్టర్ మిన్న శివరామకృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో పెరిక సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్ నివాసంలో నూతన సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన పట్టణ నూతన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. నూతన కమిటీ సభ్యులు అందరిని కలుపుకొని పోతూ పనులను చక్కబెట్టుకోవాలని సూచించారు.రాష్ట్ర, జిల్లా సంఘ పెద్దలను సంప్రదించి దసరా లోపు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకుందామని అన్నారు. గత 13 సంవత్సరాలుగా బాల్లు శ్రీనివాస్ అధ్యక్షులుగా తన న్యూ మిలీనియం పాఠశాలలో సంఘ కార్యకలాపాలను నిర్వహించగా, ప్రస్తుతం అదే బాటలో అధ్యక్షుడిగా పత్తి పాక వేణుధర్ తన నివాసంలో సంఘ భవనాన్ని ప్రారంభించడం అభినందనీయ మన్నారు. అనంతరం పట్టణ నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు, మన అమ్మ ఆసుపత్రి అధినేత డాక్టర్ దాచేపల్లి సుధీర్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల రాంబాబు, మాజీ అధ్యక్షులు బాల్లు శ్రీనివాస్, బొలిశెట్టి మధు, అంకతి వెంకన్న, పూర్వ అధ్యక్షులు దొంగరి నాగేశ్వర్ రావు, పట్టణ పెరిక సంఘం గౌరవ అధ్యక్షులు బంధు వీరయ్య,అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, సహ అధ్యక్షులు యర్రంశెట్టి రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి పోతురాజు నరసయ్య, కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్ తో పాటు కుల ప్రముఖులు, పట్టణ సంఘం నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

## సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగష్టు 24 (జనంసాక్షి):** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని వారి సేవలను కొనియాడారు. నల్గొండ జిల్లా ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించడానికి రైతులతో కలిసి వందల కిలోమీటర్లు సురవరం పాదయాత్ర చేసారని గుర్తు చేశారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని నల్లమల్ల అడవుల్లో యురేనియం త్రవ్వకాలకు వ్యతిరేకంగా మునుగోడులో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రభుత్వాలపై పోరాటం చేసిన ప్రజా నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. సీపీఐ కార్యకర్తలు అందరు ఆయన ఆశయ సాధనకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు కల్లు చరణ్ రెడ్డి, పట్టణ కార్యదర్శి సోమ్లా నాయక్, సహాయ కార్యదర్శి మల్లయ్య చారి, సోమ్లా నాయక్ సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

